కార్తీకమాసంలో ఆర్జిత సేవల్లో మార్పులు

శ్రీశైలం నవంబ్ 3: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను కార్తీకమాసంలో దర్శించుకు నేందుకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నందుకు ఆర్జిత సేవలు దర్శన విధానాల్లో పలు మార్పులు చేస్తున్నట్లు ఈవో పెద్దిరాజు పేర్కొన్నారు. కార్తీక మాసాంతం ఉభయ తెలుగు రాష్ట్రాల తోపాటు ఉత్తరదక్షిణాది యాత్రికులు వేలాదిగా వస్తుండటంతో స్వామివారి గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, వృద్ధమల్లికార్జున స్వామి వారి బిల్వార్చన అభిషేకాలు పూర్తిగా నిలిపివేశామన్నారు. వారాంతపు సెలవులు, ప్రత్యేక పర్వదినాలైన ఏకాదశి, పౌర్ణమి రోజుల్లో స్పర్శదర్శనాలు నిలిపివేసి భక్తులందరికీ అలంకార దర్శనాలు మాత్రమే కల్పించేం దుకు నిర్ణయించినట్లు తెలిపారు. సాధారణ రోజుల్లో నాలుగు విడతలుగా ఉండే స్పర్శ దర్శనాల కోసం ఆన్‌లైన్‌లో టికెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. srisailadevasthanam.org , గూగుల్ ప్లే స్టోర్ నుంచి శ్రీశైల దేవస్థానం అఫీషియల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సేవా టికెట్లు, స్పర్శ దర్శనం టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చునని ఆలయ అధికారులు తెలిపారు. అలాగే శ్రీశైల టీవీ ఛానల్ ద్వారా ప్రసారమయ్యే పరోక్షసేవల తోపాటు ప్రత్యక్షంగా పాల్గొనేం దుకు రుద్ర, మృత్యుంజయ, చండీ హోమాలను రెండు విడతలుగా జరిపించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

రైస్‌మిల్లులు తనిఖీ

రైస్‌మిల్లుల యజమానులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

కొల్లాపూర్, నవంబ్ 3: జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారితో పాటు పలువురు అధికారుల బృందం శుక్రవారం సాయంత్రం కొల్లాపూర్ పట్టణంలోని పలు రైస్‌మిల్లులను తనిఖీ చేశారు. ఈనెల 30వ తేదీ వరకు రైస్‌మిల్లర్లు నేరుగా నిర్దేశించిన బియ్యాన్ని సీఎంఆర్‌కు సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ సీతారామారావు యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎంఆర్‌కు సరఫరా చేయనివారిలో లక్ష్మీవెంకటేశ్వర రైస్‌మిల్లు, లక్ష్మీనరసింహ ఇండస్ట్రీస్, రాఘవేంద్ర రైస్ మిల్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రైస్‌మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు.

పాఠశాల విద్యార్థులకు అల్పాహారం

కోడేరు వడ్డెర కాలనీ పాఠశాలలో అల్పాహారం తింటున్న విద్యార్థులు

కోడేరు నవంబ్ 3: మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అల్పాహారం అందజేశారు. ఈసందర్భంగా ఆ కాలనీకి చెందిన తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ అందుబాటులోకి తీసుకురావటం శుభపరిణామమన్నారు. పేద విద్యార్థులు ఉదయం పూట అర్థాకలితో ఉండకూడదని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. దీనిని ప్రతి పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యలో మంచి ప్రావీణ్యత పొందాలని సూచించారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

పెంట్లవెల్లి, నవంబ్ 3 : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మద్యం దుకాణదారులపై శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. జటప్రోల్ ఒక్కరిని, పెంట్లవెల్లిలో మరొకరిపై కేస్ నమోదు చేసి వారి నుంచి 10 బీర్లు,34 క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఈదా డుపో ఎక్సైజ్ అధికారులు శంకర్ నాయక్,శివ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

● ఎమ్మెల్యే మాతృమూర్తి బీరం బిచ్చమ్మ ఎన్నికల ప్రచారం

కొల్లాపూర్, నవంబర్ 3: కారు గుర్తుకు ఓటేసి నా కొడుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే మాతృమూర్తి బీరం బిచ్చమ్మ ప్రజలకు కోరారు. మీ కొడుకులా, బిడ్డలాగా భావించాలని అన్నారు. శుక్రవారం పట్టణంలో 12వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ హైమావతి ఎల్లాగౌడ్, మాజీ ఎంపీటీసీ మదం బాల స్వామి యాదవ్, పార్టీ నాయకులు మూర్తి కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి బీరం గెలుపు కోసం ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొల్లాపూర్ పట్టణంలో అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, సైడ్రైన్లు, హైమాస్ట్ లైట్లు, పట్టణంలో ప్రధాన రోడ్డు పై డివైడర్లు, సర్కిళ్ల సుందరీకరణ పనులు చేశారని, ఆ పనులు నేడు కనిపిస్తున్నాయని, పని చేసే నాయకుడిని, మీతో ప్రేమాభిమానాలను పంచుకునే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

కొల్లాపూర్ 12వ వార్డులో ప్రచారం చేస్తున్న బీరం బిచ్చమ్మ

కొల్లాపూర్: మొలచింతపల్లిలో ప్రచారం చేస్తున్న గౌరారం వెంకట్‌రెడ్డి

మొలచింతపల్లిలో ప్రచారం షురూ..

కొల్లాపూర్ మండలంలోని మొలచింతపల్లిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గౌరారం వెంకట్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ముందుగా ఆయన గ్రామంలోని ఆంజనేయాలయంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని శతాధిక వృద్ధుడు బిజినేపల్లి కిష్టారెడ్డిని ఓటెక్కడేస్తావని ప్రశ్నిస్తే, కేసీఆర్‌కే అని సమాధానం చెప్పారు. రచ్చబండ వద్ద గౌరారం వెంకట్‌రెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయన్నారు. మీరు కృతజ్ఞతగా కారు గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గండి భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు శ్రీరాములు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముష్టి కర్రెన్న, నాయకులు శ్రీనివాస్‌రావు, చౌడయ్య, గోవింద్, వార్డుసభ్యుడు గోవింద్, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్ తదితరులున్నారు.

భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

జొన్నల బొగుడలో ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 3: మండల పరిధిలోని ఆదిరాల, జొన్నల బొగుడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మ ఆధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో ఆమె వారికి టీఆర్ఎస్ ఖండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆమె తెలిపారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ భర్త రవినాయక్, కురుమయ్య తదితరులు ఉన్నారు.

సామర్థ్యాలు పెంచాలి

పాన్‌గల్‌లో కేజీబీవీని తనిఖీ చేస్తున్న జిల్లా విద్యాధికారి నరహరి

పాన్‌గల్, నవంబ్ 3: విద్యార్థుల సామర్థ్యాలు పెంచాలని జిల్లా విద్యాధికారి నరహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం తోపాటు కేతేపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలను డీఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో నరహరి మాట్లాడుతూ మండలంలోని 31 సెలెక్టెడ్ పాఠశాలల్లో 3వ, 6వ, 9వ తరగతుల విద్యార్థులకు సీస్ పరీక్షలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటు బోధనా సామర్థ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, హెచ్ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, సీఆర్పీ గోవిందు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

పాన్‌గల్, నవంబర్3: వన నర్సరీల్లో మొక్కలు, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల దబుష్వా పోలింగ్ స్టేషన్లలో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉపాధి కూలీల డబ్బులు సకాలంలో చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీవో రఘురామ్, ఏపీవో కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాజాగౌడ్

పెద్దకొత్తపల్లి, నవంబ్ 3: మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సింగిల్ విండో చైర్మన్ రాజాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో సమావేశాలు నిర్వహించడానికు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల నుండి వచ్చే కార్యకర్తలు కార్యాలయంలో మండల నాయకులు సూచనల సలహాలు తీసుకొని ఎన్నికల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నమ్మవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, వివిధ గ్రామాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల నాయకులు ఉన్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

కేతేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పాన్‌గల్,నవంబ్ 3:మండలంలోని కేతేపల్లి గ్రామంలో కొల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాజేష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, పరమేశ్వర్ మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అంశాలపై గడపగడపకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంతరెడ్డి, వార్డు మెంబర్ మౌలాలి, గంగన్న, కురుమయ్య, రాంగోపాల్, వినోద్‌గౌడ్, పవన్ పాల్గొన్నారు.